## శ్రీనిధి, శివాని నృత్య అరంగేట్రం



భరతనాట్య రంగ ప్రవేశం చేస్తున్న నృత్యకారిణులు

రవీంద్ర భారతి, మే 23 : 'పార్వతి శంకర నమోస్తుతే' తో ఆరంభమైన నృత్యం.. అనంతరం పంచ వైష్ణవ క్షేత్రాలలో ముందుగా తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి కొండ ఎక్కుతూ 'శ్రీనివాసా గోవిందా' అనే నామ స్మరణతో మార్మోగింది. శ్రీరంగంలో విశ్రాంతిలో ఉన్న రంగనాథుడిపై చేసిన నృత్యం రామాయణ స్మృతిని గుర్తుకు తెస్తుంది. ఆపై ఉడుపిలో శ్రీకృష్ణుడి బాల రూపాన్ని తమ నృత్యంతో ఆవిష్కృతం చేశారు. అనంతరం గురువాయూరులో చేసిన నృత్యం అందరి హృదయాలను హత్తుకుంది. తిరువనంతపురంలో పద్మనాభ స్వామి దర్శనంతో ఐదు వైష్ణవ క్షేత్రాల యాత్రకు అందమైన ముగింపు పలికారు. ఈ అద్భుత ఘట్టాలను భరతనాట్యంలో ఆరంగేట్ర ప్రదర్శనలో భాగంగా శ్రీనిధి రామస్వామి, శివాని నంబియర్ ప్రదర్శించారు. శంకరానంద కళాక్షేత్రం ఆధ్వర్యంలో సాగిన ఈ నృత్య ప్రదర్శనకు రవీంద్ర భారతి వేదికైంది. శంకరానంద కళాక్షేత్రం డైరెక్టర్ డాక్టర్ ఆనంద శంకర్ జయంత్ శిష్యులైన ఈ యువ నర్తకులు మొదటి నుంచే ప్రేక్షకులను కట్టిపడేశారు.

రెండో భాగంలో విష్ణుమూర్తి ఆశ్రయించిన ఐదు వైష్ణవ క్షేత్రాలలోకి తీసుకువెళ్లారు. 'పంచ వైష్ణవక్షేత్ర దర్శనం' పేరుతో యువ నర్తకులు ప్రేక్షకులను తిరుమల, శ్రీరంగం, ఉడుపి, గురువాయూరు, తిరువనంతపురం అనే ఐదు ప్రముఖ వైష్ణవ క్షేత్రాల సందర్శన చేశారు. ప్రతి క్షేత్రానికి చెందిన భక్తి కవులు స్వరపరచిన పాటలపై నృత్య ప్రదర్శన చేశారు. తిరుమలతో ప్రారంభమైన ఈ భాగంలో 'శ్రీనివాసా గోవిందా' అనే భక్తిగీతంతో నర్తకులు తిరుమల కొండలపై నడకను ప్రతిబింబించే విధంగా నృత్యం చేశారు. అనంతరం ఈ ప్రదర్శన శ్రీరంగం వైపు మళ్లింది. అక్కడ శేష తలపైన విరాజిల్లుతున్న రంగనాథుడిని చూసి ఆశ్చర్యపోతూ చేసిన నృత్యం రామాయణంలోని ఘట్టాలను గుర్తుకు తెస్తుంది. ఇది శ్రీనిధి ఒక అద్భుతమైన సోలో ప్రదర్శనగా మలిచింది. రామాయణంలోని ప్రతీ పాత్రను స్వల్ప పాత్రలుగా ఆమె ఆవిష్కరించింది.

అనంతరం శివాని ఉడుపి క్షేత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చింది. ముద్దాడే తల్లి పాత్రలో చిన్న కృష్ణుడిని అలంకరిస్తూ, అల్లరి కృష్ణునికి సేవ చేసే తల్లి నుంచి భక్తురాలిగా మారి ఆయన ఆశీస్సులు కోరే ఘట్టాన్ని ఆవిష్కృతం చేసింది. టీఎస్ రాధాకృష్ణన్ స్వరపరచిన గీతాన్ని ప్రార్థన రూపంలో ప్రదర్శించారు. సంగీత విభాగంలో గాత్రం శ్వేతా ప్రసాద్, మృదంగం టీపి బాలసుబ్రహ్మణ్యం వయలిన్ కే సాయికుమార్, వేణువు, ఉమావెంకటేశ్వరులు అందించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా డాక్టర్ రాజేశ్వరి సాయినాథ్, జీవీ అన్నారావు, మిథున్ శ్యామ్ హాజరయ్యారు.

## ఎల్లమ్మ ఆలయ చరిత్ర శిలాఫలకం ఏర్పాటు చేయండి



గోల్కొండ బోనాల ఉత్సవ కమిటీ సభ్యులతో ప్రమాణం చేయిస్తున్న ఈవో వసంత

మెహిదీపట్నం, మే 23 : గోల్కొండ కోటలో ఉన్న జగదాంబ ఎల్లమ్మ ఆలయ చరిత్రను సందర్శకులు, పర్యటకులు తెలుసుకునే విధంగా ఆలయం వద్ద పురావస్తు శాఖ అధికారులు బోర్డును ఏర్పాటు చేయాలని ఆలయ ఈవో వసంత, బోనాల కులవృత్తుల సంఘం సలహాదారు సాయిబాబా చారి, అధ్యక్షుడు శివశంకర్, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌చారి పురావస్తు శాఖ సూపరింటెండెంట్ డాక్టర్ నిఖిల్‌దాస్‌ను కోరారు. శుక్రవారం గోల్కొండ కోటలో కోట కన్జర్వేటివ్ ఆఫీసర్ మల్లేశ్‌తో కలిసి, సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ నిఖిల్ దాస్ పర్యటించారు. ఈ సందర్భంగా జగదాంబిక ఎల్లమ్మ ఆలయం వద్దకు వచ్చిన పురావస్తు శాఖ అధికారులను ఆలయ ఈవో, కుల వృత్తుల సంఘం నాయకులు చరిత్రను శిలాఫలకంపై రాసి ఏర్పాటు చేయాలని కోరారు. ఆలయ చరిత్రకు సంబంధించిన వివరాలను అందిస్తే బోనాలు ప్రారంభమయ్యే లోగా శిలాఫలకం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని సూపరింటెండెంట్ నిఖిల్దాస్ అన్నారు.

**గోల్కొండ బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్‌గా చంటిబాబు..**

గోల్కొండ కోట జగదాంబ ఎల్లమ్మ ఆలయంలో ఆషాఢమాసంలో నెలరోజులపాటు జరిగే బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి శాయశక్తుల కృషి చేస్తానని ఉత్సవ కమిటీ చైర్మన్ కే చంటి బాబు అన్నారు.

**● ఆలయ ఈవో వసంత**

శుక్రవారం గోల్కొండ జగదాంబిక ఎల్లమ్మ ఆలయం ఆవరణలో ఉత్సవ కమిటీ సభ్యులుగా నియమితులైన ఏడుగురితో ఆలయ ఈవో వసంత ప్రమాణ స్వీకారం చేయించారు. లంగర్‌హౌస్‌కు చెందిన సీనియర్ నాయకులు కే చంటిబాబు, ఆకుల ప్రదీప్‌కుమార్, సంతోష్‌కుమార్, శ్రీకాంత్, యాదగిరి, అనిత సభ్యులుగా, ఆలయ పూజారి సర్వేశ్ చారి ఎక్స్ అఫీషియో మెంబర్గా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం సభ్యులందరూ కలిసి కే చంటి బాబును చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చంటిబాబు మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలతో జూన్ 26వ తేదీ నుంచి నెల రోజులపాటు జరగనున్న ఆషాఢమాస బోనాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సలహాదారు, సంఘ సేవకులు సిరుగుమల్లె రాజువస్తాద్, కార్వాన్ నియోజకవర్గ సీనియర్ నాయకులు ఉస్మాన్ బిన్‌అల్‌హాజరి, కూరాకుల కృష్ణ, వేణుగౌడ్, కుల వృత్తిదారుల సంఘం సలహాదారు సాయిబాబాచారి, అధ్యక్షులు శివశంకర్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్ చారి, మహంకాళి ఆలయ పూజారి సురేశ్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## కంటి జబ్బులను నిర్లక్ష్యం చేయొద్దు



విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు తదితరులు

కాచిగూడ, మే 23: మనిషికి కళ్లు అతి ముఖ్యమని, వాటిని అశ్రద్ధ చేయవద్దని కాచిగూడ కార్పొరేటర్ ఉమా యాదవ్ అన్నారు. శుక్రవారం డివిజన్‌లోని చెప్పల్ బజార్, ఇందిరా నగర్ లోని అంగన్‌వాడీ కేంద్రంలో 1 నుంచి 5 సంవత్సరాల విద్యార్థులకు కంటి పరీక్షలను నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. విద్యార్థులు కంటి జబ్బులను నిర్లక్ష్యం చేయరాదని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేశ్, డాక్టర్ జనార్దన్, రమేశ్‌యాదవ్, అలేఖ్య, సబిత, భీమ్రాజ్, మల్లికార్జున్, సంతోష్, రవియాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మహమ్మారిని కూకటి వేళ్లతో పెకిలించాలి



కాచిగూడ ఏసీపీ హరీశ్‌కుమార్‌ను సన్మానిస్తున్న సెంట్రల్ పీస్ కమిటీ ప్రతినిధులు

కాచిగూడ, మే 23 : ప్రజలు మారక ద్రవ్యాలకు బానిసలు కావద్దని, డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ, జీవితాలను కాపాడుకోవాలని కాచిగూడ డివిజన్ ఏసీపీ వై.హరీశ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కాచిగూడ ఏసీపీ కార్యాలయంలో సెంట్రల్ పీస్ కమిటీ ఈస్ట్ జోన్ ప్రతినిధులతో డ్రగ్స్, రానున్న పండుగలపై సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ జీవితాలను నాశనం చేస్తున్న డ్రగ్స్ మాఫియాపై రాజకీయాలకు అతీతంగా ఉక్కు పాదం మోపాలని ఆయన పిలుపునిచ్చారు. రానున్న పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నారాయణరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శరత్ శ్యామ్, మీర్ యూసుఫ్ హమీద్, ఫరీదొద్దీన్ యూనస్, వెంకట్, లక్ష్మణ్, ప్రదీప్, ఇంతియాజ్, సిద్ధిక్, సురేందర్ సింగ్, విజయ్ రాటి, శ్రీలత, హరినివాస్, న్యాయవాదులు శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ, పీస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మద్యపాన నిషేధం బోర్డును తొలగించాలి

మెహిదీపట్నం, మే 23 : గోల్కొండ కోటలో పురావస్తు శాఖ అధికారులు మద్యపానం నిషేధం బోర్డును పెట్టడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆషాఢమాసం బోనాలు సమీపిస్తున్న సమయంలో ఈ బోర్డు పెట్టడం వివాదాస్పదంగా మారింది. తెలంగాణలో బోనాలు అంటేనే అమ్మవారికి నైవేద్యంగా మద్యం పెట్టడం ఆనవాయితీ. ఎప్పుడూ లేని విధంగా ఇప్పుడు గోల్కొండ కోటలో కొత్తగా మద్యపానం నిషేధం బోర్డును పెట్టడమేంటంటూ స్థానికులు మండిపడుతున్నారు. బోనాల నేపథ్యంలో అధికారులు వెంటనే ఈ బోర్డును భక్తులు కోరుతున్నారు.




గోల్కొండ పుట్ట సమీపంలో ఏర్పాటు చేసిన మద్యపానం నిషేధం బోర్డు

## ప్రకృతిని అందించేందుకు పచ్చని చెట్లు నాటాలి



కాచిగూడ రైల్వే ప్రాంతంలో మొక్కను నాటుతున్న సీఎంఎస్ డాక్టర్ పద్మ, డైరెక్టర్ బాలాజీ తదితరులు

కాచిగూడ, మే 23: రాబోయే తరాలకు పచ్చదనాన్ని ఇవ్వడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని రైల్వే సీఎంఎస్ డాక్టర్ పద్మ అన్నారు. ఈనెల 22 నుంచి జూన్ 5 వరకు నిర్వహించే ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా కాచిగూడ రైల్వే స్టేషన్ ప్రాంతంలో సీఎంఎస్ డాక్టర్ పద్మ, రైల్వే అధికారులు మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కాలుష్య రహిత ప్రకృతిని అందించేందుకు పచ్చని చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛమైన వాతావరణంలో గాలి పీల్చి ఆరోగ్యంగా జీవించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ స్టేషన్ డైరెక్టర్ కె. బాలాజీ, డాక్టర్ నవీన్, కవిత, బాబులుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు

## నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు అందజేయాలి



డీఆర్‌వో వెంకటాచారికి వినతిపత్రం అందజేస్తున్న జియాగూడ మాజీ కార్పొరేటర్ మిత్రకృష్ణ

జియాగూడ, మే 23 : నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు అందజేసి ప్రభుత్వం పేదలకు అండగా ఉండాలని కోరుతూ హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారిని శుక్రవారం జియాగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ మిత్రకృష్ణ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జియాగూడ డివిజన్ పరిధిలో నిర్మించిన 840 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలలో 230 ఇండ్లు కాళీగా ఉన్నవాటిని స్థానికులకు అందజేయాలని కోరినట్లు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా జియాగూడ డివిజన్ పరిధిలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కోసం గతంలో ధరఖాస్తు చేసుకున్న స్థానికులకే కేటాయింటాలని డీఆర్‌వోను కోరినట్లు ఆయన వివరించారు. స్థానికులలో ఎంతో మంది నిరుపెదలు ఉన్నారని వారికి కేటాయిస్థామని గతంతో అధికారులు హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఇప్పటికే అలస్యమైందని నిరుపెదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించి వారికి అదుకోవాలని అన్నారు. నాయకులు అభిషేక్, విజయ్, ఉమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వెదిరెకు పద్మ విభూషణ్ ఇవ్వాలి




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వెదిరె అరవింద్‌రెడ్డి

రవీంద్ర భారతి, మే 23: భూదాన ఉద్యమానికి ఆద్యుడైన పోచంపల్లికి చెందిన వెదిరె రామచంద్రారెడ్డికి పద్మ విభూషణ్ ఇవ్వాలని అఖిల భారత సర్వోదయ మండలి మేనేజింగ్ ట్రస్టీ మహాదేవ్ విద్రోహి డిమాండ్ చేశారు. శుక్రవారం దేశోద్ధారక భవన్‌లో భూదాన ఉద్యమ ప్రాముఖ్యం – గతం మరియు వర్తమానం – వేదిరె రామచంద్ర రెడ్డి భూదాన ఉద్యమ స్థాపకుడు అనే అంశంపై తెలంగాణ సర్వోదయ మండలి ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఇందులో అఖిల భారత సర్వోదయ మండలి మేనేజింగ్ ట్రస్టీ మహాదేవ్‌తో పాటు అఖిల భారత సర్వోదయ మండలి జాతీయ అధ్యక్షుడు వెదిరె అరవింద్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు తోలుపునూరి కృష్ణగౌడ్, భూదాన్ రామచంద్రారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు డా. వెదిరె ప్రబోధ్‌చంద్రారెడ్డి, ప్రమోతీష్ చంద్రారెడ్డి, తెలంగాణ సర్వోదయ మండలి నేత టి. నరేశ్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోచంపల్లి భూదాన పోచంపల్లిగా మారడానికి కారణం వెదిరె రామచంద్రారెడ్డి అన్నారు. తనకున్న 12 వందల ఎకరాలను కూడా భూదాన ఉద్యమంలో దానం చేసారని తెలిపారు. భూదాన ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిన వెదిరె రామచంద్రారెడ్డికి పద్మ విభూషణ్ అందజేయాలన్నారు. అలాగే ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని.. పాఠ్యాంశాల్లో ఆయన జీవితచరిత్రను చేర్చాలని కోరారు. జులై 17న ఆయన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు.

## సమస్యలు పరిష్కరించాలని అడిషనల్ డైరెక్టర్‌కు వినతి



విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ లింగయ్యను సన్మానిస్తున్న మారం జగదీశ్వర్, డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేని, కె. ఆర్. రాజ్‌కుమార్ తదితరులు

అబిడ్స్, మే 23 : టీజీ జేఏసీసీ చైర్మన్ మారం జగదీశ్వర్, డిప్యూటీ సెక్రెటరీ జనరల్ ఎస్ఎం హుస్సేని ముజీబ్, టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్లు పర్వతాలు, గోవర్ధన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన టీఎన్జీవో స్కూల్ ఎడ్యుకేషన్ ఫోరం అధ్యక్షులు కె.ఆర్ రాజ్ కుమార్, కార్యదర్శి ఎండీ ఫక్రుద్దీన్ అహ్మద్, టీఎన్జీవోస్ హైదరాబాద్ సిటీ ప్రెసిడెంట్ శ్రీకాంత్, సెక్రెటరీ హరికృష్ణ , జాయింట్ సెక్రెటరీ సత్యమూర్తి, టీఎన్జీవోస్ డీఎస్సీ యూనిట్ అధ్యక్షుడు ఫణి రాజు ఎన్నికైన నూతన ఫోరం సభ్యులతో కలిసి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆఫీసులో అడిషనల్ డైరెక్టర్ లింగయ్యా ను కలిసి వివిధ సమస్యలను చర్చించడం జరిగింది. దీనికి వారు సానుకూలంగా స్పందించి సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని కేఆర్ రాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో స్కూల్ ఎడ్యుకేషన్ సెంట్రల్ ఫోరం ట్రెజరర్ పవన్ బాబు, వైస్ ప్రెసిడెంట్లు ఎం. భాస్కర్ , ఆర్. అశోక్, జాయింట్ సెక్రెటరీలు రమేశ్, సుదర్శన్, శ్రీనివాస్ బాబు, పబ్లిసిటీ సెక్రటరీలు టి. దిలీప్‌కుమార్‌యాదవ్, ఫిరోజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు శివ, శ్రీనివాస్, కల్చరల్ సెక్రటరీలు, ఈసీ మెంబర్లు యోగేందర్, శివరాజ్, మరియు టీఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ తరపున ట్రెజరర్ ప్రేమ్, పబ్లిసిటీ సెక్రటరీ ఎంవై రవి, టీఎన్జీవో సీనియర్ నాయకులు ఎస్ పవన్, అక్బర్, అనిల్, కిరణ్, నూరుద్దీన్, సంతోష్, తాహెర్, మధు, మీర్జా అలీ బేగ, సాయి కుమార్, పరమేశ్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబర్‌పేట తాసీల్దార్‌గా అన్వర్ హుస్సేన్



అన్వర్ హుస్సేన్

అంబర్‌పేట, మే 23 : అంబర్‌పేట మండల కొత్త తాసీల్దార్‌గా అన్వర్ హుస్సేన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నల్గొండ జిల్లా కొండమల్లెపల్లి మండలం తాసీల్దార్‌గా పని చేసిన అన్వర్ బదిలీపై హైదరాబాద్‌కు వచ్చారు. జిల్లా కలెక్టరేట్‌లో రిపోర్టు చేయగా.. కలెక్టర్ అంబర్‌పేట తాసీల్దార్‌గా పోస్టింగ్ ఇచ్చారు.

## ఎలాహంక రైల్లో ఇద్దరి బంగారు చైన్లు చోరీ

కాచిగూడ, మే 23: ఎలంక రైల్లో దొంగతనాలు జరిగాయి. కాచిగూడ రైల్వే సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం సరూర్ నగర్ ప్రాంతానికి చెందిన వాణి(49)ఎలంక రైల్లో కాచిగూడకు వస్తుండగా మార్గ మధ్య ఇటిక్యాల రైల్వేస్టేషన్ సమీపంలో గల క్రాసింగ్ వద్ద గురువారం అర్ధరాత్రి రైలు స్లో కావడంతో ఇదే అదునుగా భావించిన గుర్తుతెలియని వ్యక్తులు రైలు కిటికీ లోంచి వాణి మెడలో ఉన్న 50 గ్రాముల మంగళసూత్రాన్ని గుంజుకొని పారిపోయారు. బాధితురాలు శుక్రవారం కాచిగూడ రైల్వే పీఎస్ లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం మహబూబ్ నగర్ రైల్వే పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసినట్లు రైల్వే సీఐ తెలిపారు.

**మరో సంఘటనలో..**

కర్నూల్‌కు చెందిన షేక్ భానుబీ(32) ఎలాహంక రైల్లో కాచిగూడకు వస్తుండగా మార్గమధ్య ఇటిక్యాల రైల్వే స్టేషన్ సమీపంలో క్రాసింగ్ వద్ద రైలు స్లో కావడంతో కిటికీలోంచి ఆమె మెడలో నుంచి మెడలో ఉన్న 10 గ్రాముల బంగారు గొలుసును గుంజుకొని పారిపోయారు. శుక్రవారం భానుబీ కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం మహబూబ్ నగర్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేసినట్లు రైల్వే సీఐ తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 11 మందికి జైలు శిక్ష

అంబర్‌పేట, మే 23 : అంబర్‌పేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 11 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జైలు శిక్ష పడిందని ఇన్‌స్పెక్టర్ సీహెచ్ సుధాకర్‌రావు తెలిపారు. ఇందులో ఒకరికి ఏడు రోజుల జైలు శిక్ష పడిందని, మరో పది మందికి ఒక్కొక్కరికి నాలుగు రోజుల చొప్పున జైలు పడిందని చెప్పారు. వీరంతా రెండోసారి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడ్డారని చెప్పారు. తాగి వాహనాలు నడపొద్దన్నారు.

# మూడు నెలల రేషన్ పంపిణీకి కసరత్తు

- జూన్‌లో సరుకులు పంపిణీ చేయాలని కేంద్రం ఆదేశాలు జారీ
- సరుకుల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారుల వెల్లడి



అబిడ్స్, మే 23: రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఆహార భద్రత కార్డుదారులకు మూడు నెలల రేషన్ సరుకులను జూన్ మాసంలో పంపిణీ చేసేందుకు ఆదేశాలు జారీ చేయగా అధికారులు పంపిణీకి కసరత్తు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం జంట నగరాలలో జూన్ జూలై ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం గోధుమలను జూన్ మాసంలోనే పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా సరుకుల కోటాలను అధికారులు శుక్రవారం వరదల చేశారు. మూడు నెలల సరుకులు ఒకే నెలలో పంపిణీ చేయడం సాధ్యమేనా అనేది చర్చనీయాంశం కాగా సరుకులను పంపిణీ చేసి కారుదారులకు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఏ రమేశ్ పేర్కొన్నారు. నగరంలోని అత్యధిక రేషన్ దుకాణాలలో నెలకు సరిపడా సరుకులను నిలువ చేసుకునే అవకాశం మాత్రమే ఉంది. కానీ ప్రభుత్వం మూడు నెలల సరుకులను ఒకేసారి పంపిణీ చేయాలని నిర్ణయించడంతో షాపులలో కోటాలను నిల్వ చేయడం సాధ్యాసాధ్యాలను అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకునేందుకు ముందుకు వస్తున్నారు. గతంలో కరోనా సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రతి కార్డులోని ఒక్కో సభ్యునికి 15 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేపట్టిన విషయం విధితమే. అయితే అప్పట్లో చేపట్టిన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ మూడు నెలల సరుకులను కూడా జూన్ మాసంలో దిగ్విజయంగా కార్డుదారులకు పంపిణీ చేస్తామని జిల్లా పౌరసరపాల శాఖ అధికారి రమేశ్ తెలిపారు.

**షాపులకు సరుకుల సరఫరాకు ప్రత్యేక చర్యలు**

ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్‌లో మూడు నెలల రేషన్ సరుకులను కార్డుదారులకు పంపిణీ చేసేందుకు సరుకులను గోడౌన్ల నుంచి రేషన్ షాపులకు సరఫరా చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాటు చేస్తున్నాం. ప్రస్తుతం ఉన్న రవాణా వ్యవస్థకు అదనంగా వాహనాలను సమకూర్చి ఆ వాహనాల ద్వారా గోడౌన్ల నుంచి సరుకులను సకాలంలో రేషన్ దుకాణాలకు సరఫరా చేస్తాం. కరోనా సమయంలో కూడా ప్రతి కార్డు సభ్యునికి 15 కిలోల బియ్యం పంపిణీ చేయడం జరిగింది. అప్పట్లో సరుకులను షాపులకు సరఫరా చేయడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసాం. ఇప్పుడు కూడా ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకొని షాపులకు సకాలంలో సరుకులు చేరేలా చర్యలు తీసుకుంటాం.

**- సాయి అరుణ్, డీఎం హైదరాబాద్**

**మూడు నెలల కోట విడుదల ...**

జంట నగరాలలోని ఆహార భద్రత కార్డుదారులకు మూడు నెలల సరుకుల పంపిణీకి గాను అధికారులు కోటాను విడుదల చేశారు. ఆయా కోటాలను రేషన్ దుకాణదారులు తమ దుకాణాలలో నిల్వ చేసుకొని జూన్, జూలై, ఆగస్టు మూడు నెలల సరుకులను జూన్ మాసంలోనే పంపిణీ చేయాల్సి ఉంటుంది. అందుకు అనుగుణంగా రేషన్ డీలర్లు ప్రత్యేక ఏర్పాటలో నిమగ్నమై ఉన్నారు. ఈ విషయమై ఇప్పటికే అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించగా త్వరలోనే డీలర్లతో కూడా సమావేశం ఏర్పాటు చేసి పంపిణీ విధానంపై ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిసింది. ఈ విషయమై జిల్లా పౌరసరసాల శాఖ అధికారి రమేశ్‌ను వివరణ కూడా సరుకులు సక్రమంగా మూడు నెలల కోటాను కార్డుదారులకు సరఫరా చేసేందుకు తగిన సూచనలు సలహాలు చేయడంతో పాటు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ నిఘా ఏర్పాటు చేస్తాం అని డీఎస్ఓ రమేశ్ తెలిపారు.

# కూరగాయల మండి కూల్చివేత

### ఏండ్ల తరబడి ప్రైవేట్ వ్యక్తుల కబ్జాలో 257 గజాల స్థలం కూల్చివేసి నిమ్స్‌కు అప్పగించిన రెవెన్యూ అధికారులు



కూల్చివేసిన కూరగాయల మండి

ఖైరతాబాద్, మే 23 : నిమ్స్‌కు సంబంధించిన స్థలంలో నిర్మించిన కూరగాయల మండిని ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. కొన్ని సంవత్సరాలుగా నిమ్స్ ఆధీనంలో ఉన్న ఈ స్థలంలో ప్రైవేట్ వ్యక్తులు కూరగాయల మండి నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిమ్స్ విస్తరణ చేపట్టగా, తక్షణమే ఆక్రమణలకు గురైన స్థలాన్నింటినీ రికవరీ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో సుమారు 32 ఎకరాల 16 గుంటల స్థలం ఉన్నట్లు రెవెన్యూ అధికారులు గుర్తించి నిమ్స్‌కు అప్పగించారు. అయితే ఎర్రమంజిల్ రోడ్డులో సుమారు 257 గజాల్లో ప్రైవేట్ వ్యక్తులు ఏర్పాటు చేసుకున్న కూరగాయల మండిని కోర్టు కేసు కారణంగా తొలగించలేకపోయారు. అప్పటికే నిర్వాహకులు ఆ స్థలాన్ని సొంతం చేసుకునేందుకు మూడు పిటిషన్లు దాఖలు చేశారు. సుదీర్ఘ విచారణ అనంతరం ఆ స్థలం పూర్తిగా నిమ్స్‌కు చెందినదని గుర్తించిన కోర్టు గతేడాది జనవరి 30న మండి నిర్వాహకుల కేసును కొట్టివేస్తూ ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు నిచ్చింది. అప్పటి నుంచి రెవెన్యూ అధికారులు మండిని కూల్చివేసే ప్రయత్నం చేస్తుండగా, నిర్వాహకులు ఏదో రకంగా అడ్డుపడుతూ వస్తున్నారు. అప్పటికే ఓ అడుగు ముందుకేసి జీవో నంబర్ ద్వారా ఆ స్థలాన్ని మొత్తం సొంతం చేసుకోవడానికి ప్రయత్నాలు కూడా చేసినట్లు తెలిసింది. హడావుడిగా రెవెన్యూ శాఖకు అక్రమమార్గంలో జీవో నంబర్ 59 కింద రూ.32.50లక్షలు సైతం చెల్లించారని ఖైరతాబాద్ తహసీల్దార్ నయీముద్దీన్ తెలిపారు. అది గ్రహించిన రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు వెంటనే తమ డబ్బులను వాపసు తీసుకోవాలని కోరినా వారు బేఖాతరు చేశారు. విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న హైదరాబాద్ కలెక్టర్ ప్రభుత్వానికి అనుకూలంగా వచ్చిన కోర్టు తీర్పు మేరకు తక్షణమే మండిని కూల్చివేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో శుక్రవారం ఖైరతాబాద్ తహసీల్దార్ నయీముద్దీన్ నేతృత్వంలో పోలీసుల సహకారంతో మండిని కూల్చివేశారు.

## ఎస్.ఆర్.నగర్ ఏసీపీగా రాఘవేంద్రరావు

వెంగళరావునగర్ : ఎస్.ఆర్.నగర్ డివిజన్ ఏసీపీగా ఎస్వీ రాఘవేంద్రరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రామగుండం స్పెషల్ బ్రాంచ్ ఏసీపీగా పనిచేసి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ .. శాంతి భద్రతలను కాపాడేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

**PUBLIC NOTICE**

General public is hereby informed and notified that Sri Thota Pandu Ranga Rao, S/o. late Sri Thota Veeraiah, is absolute owner and possessor of all that the property bearing municipal No. 3-2-823/2, (old No. 3-2-823/1) situated at Rahmathbagh, Chappal Bazar, Kachiguda, Hyderabad, admeasuring 107.33 square yards. Subsequently Sri Thota Pandu Ranga Rao, obtained loan from M/s. Canara Bank (formerly e syndicate bank lingampally branch),Hyderabad, by creating mortgage in respect of the above property and has also deposited the sale deed bearing document No.832/1981, dated 29-06-1981, gift settlement deed bearing document No.3222/2005, dated 05-09-2005 and the building permission in respect of the above property.

During merger of the M/s. Canara Bank of Kachiguda branch, with Lingampally branch, the above mentioned documents have been lost while in transit. Thereafter the manager of the bank had lodged a complaint with the PoliceKachiguda, informing about the lost of above documents. Upon enquiry the Police Kachiguda, Hyderabad, had issued a certificate that inspite of their best efforts they could not trace the above mentioned documents vide certificate No.152014052516202829l8, dated 14-05-2025. It has been clearly mentioned in the certificate that the holder can obtain duplicate copies and to proceed with the matter in future in respect of the above mentioned property.

In the event of anybody finding the file containing the above mentioned original documents, must approach the undersigned along with all the original documents at the earliest and handover the same to the undersigned.

**Sd/- R.V.S. RAGHAVENDER RAO, Advocate**
Off: H.No. 12-13-387, 2nd floor, Street No.1, Lane No.1, Tarnaka, Sec'bad-17. Email: rrvsrrao@gmail.com,
**Cell No: 9440521711.**